తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110
సంపుటి : 22 సంచిక : 329 | మంగళవారం నవంబర్ 05 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ప్రపంచమంతటా పుష్ప 2 ఫీవర్.. హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్న అడ్వాన్స్ బుకింగ్స్!

8 లో..

ఇదండీ..కబురు..





# నవంబర్ 8న సీఎం రేవంత్ పాదయాత్ర

- » మూసీ వెంట నడవనున్న రేవంత్ రెడ్డి
- » బీబీనగర్ -వలిగొండ మధ్య 6 కి.మీ నడక
- » కాలుష్య పరిస్థితిని ప్రజలకు చెప్పేందుకే
- » స్థానిక లీడర్ల కోరిక మేరకు నిర్ణయం.. కాసేపట్లో రూట్ మ్యాప్
- » యాదాద్రి దర్శనం తర్వాత వలిగొండ మండలం సంగెం గ్రామానికి సీఎం

కబురు, హైదరాబాద్ నవంబర్ 4

మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ - బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడుస్తూ అక్కడి కాలుష్యం పరిస్థితిని ప్రజలకు వివరించనున్నారు. మూసీ పునరుజ్జీవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందు కోసం ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపీ చామల కిరణ్? కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ తో కూడా పలువురు ప్రజాప్రతినిధులతో కూడిన బృందాన్నిసియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది.

తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది.. హైదరాబాద్ లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని పలుమార్లు సీఎం చెప్పారు.పశువుల పాలు కూడా ఎర్రగా వస్తున్నాయని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టేందుకు, ప్రజలకు వాస్తవ పరిస్థితిని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విడమర్చి చెప్పేందుకు సీఎం సిద్ధమయ్యారు.

మిగతాది 2లో

# సర్పంచ్‌లకు మార్చిలోగా బకాయిలు చెల్లిస్తాం

కబురు, హైదరాబాద్ నవంబర్ 4

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠి (చిట్‌చాట్)లో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారు? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు.

# 400 మందితో ఇంటరాక్షన్ కులగణనపై చర్చకు రాహుల్



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రేపు బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న

2 లో

# మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి


- » గెలుపే లక్ష్యం ప్రచారాలు
- » పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే వైదొలిగిన మనోజ్ జరాంగే

కబురు,మహారాష్ట్ర నవంబర్ 4

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. మిగతాద్ది 2 లో

# 24 గంటల ఉచిత కరెంట్.. కేసీఆర్ సాధించిన ఘనత

## - మాజీ మంత్రి హరీశ్‌రావు



కబురు, హైదరాబాద్ నవంబర్ 4

24 గంటల పాటు కరెంట్ విషయంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్నట్లుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది భారాస, కేసీఆరేనని తెలిపారు. కానీ ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల విద్యుత్ సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర కాంగ్రెస్‌తోపాటు సీఎం రేవంత్‌రెడ్డిదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ సాధించిన ఆ ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో భారాస సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శమని పేర్కొన్నారు.



# హిమాయత్ సాగర్ పై హైడ్రా ఫోకస్

కబురు, హైదరాబాద్ నవంబర్ 4

హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలను అరికట్టడమే లక్ష్యంగా రంగంలోకి దిగిన హైడ్రా ఇప్పుడు హిమాయత్ సాగర్ పై ఫోకస్ పెట్టింది. హిమాయత్ సాగర్ ఎఫ్టిఎల్, బఫర్ జోన్ గుర్తించేందుకు చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా సర్వే చేయాలని నిర్ణయించింది హైడ్రా. 2010 నుంచి 2024 వరకు హిమాయత్ సాగర్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

02

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



కబురు, హైదరాబాద్ నవంబర్ 4 :మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

02

# 2028లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం



కబురు, హైదరాబాద్ నవంబర్ 4

తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.

మిగతాది 2లో

# ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

- పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్
- మద్దతుగా బిఆర్ఎస్ నేతల ఆందోళన
- హరీష్ రావు తదితరుల అరెస్ట్
- అరెస్ట్‌లను ఖండించిన కెటిఆర్ తదితరులు





కబురు, హైదరాబాద్ నవంబర్ 4

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు.


మిగతాద్ది 2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# అజ్ఞాన జ్ఞానం

అని బైబిల్ వాక్కు. అజ్ఞానం అనాది నుంచి ఉన్నది. సృష్టిలో అజ్ఞానానికి ముందు ఏముందో ఎవరికీ తెలీదు. అజ్ఞానం అమేయమైనదిబీ అజ్ఞానం అప్రమేయమైనదిబీ అజ్ఞానం అనాదినిధనమైనదిబీ అజ్ఞానం అప్రయత్నలబ్ధమైనదిబీ అజ్ఞానం అగాధమైనదిబీ అజ్ఞానం అనంతమైనదిబీ అజ్ఞానం అజరామరమైనది.




విచిత్రంగా జ్ఞానాజ్ఞానాల నడుమ ఒక సారూప్యత ఉంది. ఇవి రెండూ అగోచరమైనవే! రెండింటికీ ఒక భేదం కూడా ఉంది. జ్ఞానానికి అవధులు ఉంటాయేమో గాని, అజ్ఞానానికి ఎలాంటి అవధులూ ఉండవు.అజ్ఞానం నుంచి మానవాళికి అప్రయత్నంగా దొరికే ఆస్తి – మూరత్వం. అజ్ఞానం నుంచి ఉద్భవించడం వల్ల మూర త్వమూ అనంతమైనదే! 'అనంతమైనవి రెండే రెండు. ఒకటి: ఈ విశ్వం, రెండు: మనుషుల మూర త్వంబీ విశ్వం సంగతి నాకింకా పూర్తిగా తెలీదు' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత అల్బర్ట్ ఐన్‌స్టీన్. మానవ మూర త్వానికి గల అనంత తత్త్వం అవగతమయ్యే నాటికి పాపం ఆయన తలపండితుడైపోయాడు. అనంతమైన అజ్ఞాన సాగరాన్ని ఈదులాడి ఒడ్డున పడితే తప్ప జ్ఞానమేమిటో తెలియదు. చాలామందికి అజ్ఞానసాగరంలో ఈదులాడుతూ ఒడ్డునున్న వాళ్ల మీదకు అజ్ఞాన తరంగాలను వెదజల్లుతుంటారు. వాళ్లకదో వేడుక! అజ్ఞానానికి గల అనేక పర్యాయపదాల్లో 'మాయ' ఒకటి. ఎవరి అజ్ఞానం వారికి తెలీదు. ఎదుటివారి అజ్ఞానాన్ని గుర్తించడంలో మాత్రం ప్రతి ఒక్కరూ జ్ఞానులే! ప్రవచన ప్రసంగాల్లో అజ్ఞానాన్ని నేరుగా ప్రస్తావిస్తే, శ్రోతల మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రవచనకర్తలు అజ్ఞానాన్ని 'మాయ' అని సున్నితంగా చెబుతుంటారు. 'తస్మాదజ్ఞాన సంభూతం హృత్‌స్థం జ్ఞానాసినాత్మన/ ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత' – (4:42) అని భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి బోధించాడు. అంటే, 'అజ్ఞానం కలిగిన బుద్ధిలో నిలకడగా ఉన్న ఆత్మ గురించిన సందేహాన్ని జ్ఞానమనే ఖడ్గంతో ఖండించి, తత్త్వజ్ఞానానికి సాధనమైన కర్మయోగాన్ని స్వీకరించు' అని అర్థం. బుద్ధిలో అజ్ఞానం ఉన్నట్లు శ్రీకృష్ణుడు గుర్తించి చెప్పాడు. కాబట్టి ఆయన జ్ఞాని. అజ్ఞానాన్ని ఖండించడానికి జ్ఞానఖడ్గాన్ని ప్రయోగించాలని ఆయన ఉద్బోధించాడు. శ్రీకృష్ణ పరమాత్ముడి గీతబోధ విన్న అర్జునుడు మొదలుకొని ఎందరెందరో జ్ఞానఖడ్గానికి పదునుపెట్టి అజ్ఞానాన్ని ఖండిస్తూనే ఉన్నారు. ఖండఖండాల అజ్ఞానం కొన్ని మెదళ్లలోకి చేరి, అఖండంగా పెరిగిపోతుండటమే విడ్డూరం. బహుశా, ఇదే మాయ కావచ్చు! 'ఇగ్నోరెన్స్ ఈజ్ బ్లిస్' అని ఇంగ్లిష్ నానుడి. అంటే, అజ్ఞానమే ఆనందమన్నమాట! ఈ నానుడినే కొంత విస్తరిస్తూ, 'అజ్ఞానమే ఆనందం అంటుంటారు గాని, అజ్ఞానం మన విధికృతం' అని చెప్పింది అమెరికన్ రచయిత్రి, పాత్రికేయురాలు గేయిల్ లైండ్స్. విధికృతమైన వాటిని ఎవరు మాత్రం తప్పించుకోగలరు కాబట్టి అజ్ఞానాన్ని కూడా ఎవరూ తప్పించుకోలేరు.

జ్ఞానాన్ని గురించి తెలుసుకోవాలంటే, జ్ఞానులు ఎంతో ప్రయాసతో ప్రయత్నించవలసి ఉంటుంది. అజ్ఞానులకు ఆ బెడద లేదు. తమకు అప్రయత్నలబ్ధమైన అజ్ఞానానందాన్ని నిక్షేపంగా ఆస్వాదిస్తుంటారు. అజ్ఞానాన్ని గురించి అసలు ఎందుకు తెలుసుకోవాలి అంటే, జ్ఞానాన్ని పెంచుకోవడానికి అని చెబుతారు చాలామంది. పాపం వాళ్లు చాలా అమాయకులు. అసలు సిసలు ముదురు జ్ఞానులు కొందరు ఉన్నారు. వాళ్లు అజ్ఞానాన్ని గురించి నానా రకాల అధ్యయనాల్లో మునిగి తేలుతూ ఉంటారు. నబాహుళ్యంలో అజ్ఞాన విస్తరణకు పనికొచ్చే పద్ధతులకు రూపకల్పన చేస్తుంటారు. వాటిని జనాల మీద ప్రయోగిస్తుంటారు. ఇదొక ప్రత్యేక శాస్త్రం. ఇంగ్లిష్‌లో దీనినే 'ఆగ్నటాలజీ' అంటారు. అంటే, అజ్ఞానాధ్యయన శాస్త్రం అన్నమాట! మన దేశంలోని విశ్వవిద్యాలయాలు ఈ శాస్త్రం మీద ఇంకా దృష్టి సారించలేదు గాని, అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలు ఈ శాస్త్రం మీద అధ్యయనాలు కొనసాగిస్తున్నాయి. 'ఆగ్నటాలజీ' అనే అజ్ఞానాధ్యయన శాస్త్రానికి ఆ పేరుతో పిలవడం ఆలస్యంగా మొదలైంది గాని, అజ్ఞానానికి సంబంధ్యించిన పరిజ్ఞానం అంతకంటే ముందు నుంచే ఆచరణలో ఉంది.స్కాటిష్ సామాజిక చరిత్రకారుడు అయాన్ బోల్ 1992లో తొలిసారిగా 'ఆగ్నటాలజీ' అనే మాటను ప్రయోగించాడు. అమెరికన్ సిగరెట్ తయారీ కంపెనీలు 1969లో ఉద్ధృతంగా చేసిన ప్రచారం ఆగ్నటాలజీకి ఉదాహరణగా నిలుస్తుందని శ్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాబర్ట్ ప్రోక్టర్ తేల్చిచెప్పాడు. కార్పొరేట్ సంస్థల నుంచి రాజకీయ పార్టీల వరకు నానా వర్గాలు ఆగ్నటాలజీ పద్ధతులను ఉపయోగించుకుంటూ, ప్రజల అజ్ఞానానికి జ్ఞాన ఖడ్గాల వల్ల ముప్పు లేకుండా కాపాడుతూ తమ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నాయి.ఇది హైటెక్కు టమారాల యుగం. జ్ఞానం జనాలకు అందుబాటులో లేని సరుకేమీ కాదు. అందుబాటులో ఉన్నంత మాత్రాన జనాలందరూ జ్ఞానాన్ని పొందినట్లు కాదు. ఈ కృత్రిమ మేధ కాలంలో కూడా రాజకీయ, తాత్త్విక అంశాలకు సంబంధించిన జ్ఞానాన్ని జనాలు విశ్వాసాలు, మతాచారాలు, ప్రచారం ద్వారా మాత్రమే పొందుతున్నారు. ఇది విపరీత అజ్ఞాన శకం. పత్రికలు, ప్రసార సాధనాలు, సామాజిక మాధ్యమాలు ఆగ్నటాలజీ ప్రయోగాలకు సాధనాలుగా మారుతున్నాయి. ప్రజలను మాయలో ముంచెత్తుతున్నాయి. 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అన్న గురజాడ ఆశయం ఎక్కడ అజ్ఞానంపై శాస్త్ర పరిశోధనలు సాగిస్తున్న నేటి పరిస్థితులెక్కడ

# మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఎక్కడికక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దుతగా వచ్చిన
మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

# నవంబర్ 8న సీఎం రేవంత్ పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

మూసీ పునరుద్ధరణ తర్వాత మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి నింపి స్వచ్ఛమైన నీటిని నదిలో పారించాలనే తలంపుతో ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ పునరుజ్జీవం ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ బాట పట్టనున్నారు.

### బర్త్ డే రోజే పాదయాత్ర

ఈ నెల 8న సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. అదే రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయనున్నారు. కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. హెలికాప్టర్ లో సీఎం యాదగిరి గుట్టకు చేరుకుంటారని తెలుస్తోంది. ఇందుకోసం చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హెలిప్యాడ్ ను కూడా సిద్ధం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకున్న అనంతరం రోడ్డు మార్గం గుండా వలిగొండ మండలం సంగెం గ్రామానికి చేరుకొని పాదయాత్ర ప్రారంభిస్తారని సమాచారం. వలిగొండ-బీబీనగర్ మధ్య దాదాపు ఆరు కిలోమీటర్ల మేర సీఎం పాదయాత్ర సాగనుంది.

# హిమాయత్ సాగర్ పై హైడ్రా ఫోకస్

మొదటిపేజీ తరువాయి

హిమాయత్ సాగర్ సర్వే పూర్తి అయిన వెంటనే ఉస్మాన్ సాగర్ పై దృష్టి పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది హైడ్రా. రెండో విడతగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 549 చెరువులకు సర్వే చేపట్టనున్న హైడ్రా... ఎఫ్టీఎల్, బఫర్ జోన్ గుర్తించేందుకు 411 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి చెరువుకు జియో ట్యాగింగ్ చేసేలా ప్రణాళిక సిద్ధమవుతోందని సమాచారం.

# 2028లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

### మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గం

రాష్ట్రంలో మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గమని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# 400 మందితో ఇంటరాక్షన్ కులగణనపై చర్చకు రాహుల్

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ష్టంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

# ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నమోదు గడువును పొడిగించండి.

– రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు టిఎంఎస్ ఛైర్మన్ డాక్టర్.బి. కేశవులు విజ్ఞప్తి...



**కబురు న్యూస్, నిజామాబాద్,నవంబర్ 04 :** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నమోదు మరో రెండు వారాల పాటు గడువును పొడిగించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు తెలంగాణ మేధావుల సంఘం ఛైర్మన్ డాక్టర్.బి. కేశవులు విజ్ఞప్తి చేశారు.మెదక్,నిజామాబాద్,కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గ ఓటర్ల నమోదుకు అనుకున్నంత స్పందన లభించడం లేదని,పట్టభద్రులు చాలామంది ఓటు నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు.నాలుగు ఉమ్మడి జిల్లాల్లో (మొత్తం కొత్త జిల్లాలు 15 మొత్తం 271 మండలాలు) దాదాపుగా 10 లక్షల మంది గ్రాడ్యుయేట్ అర్హులు ఉండగా ఇప్పటివరకు 2 లక్షల మంది కూడ ఎన్ రోల్ చేసుకోలేకపోయారని,ప్రత్యేక క్యాంపులను,బృందాలను ఏర్పాటు చేసి కనీసం 50 శాతం ఎన్ రోల్ చేరాలంటే గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు.అధికారుల వైపు నుంచి ఓటరు నమోదు ప్రక్రియ గురించి మొక్కుబడిగానే అవగాహన కార్యక్రమాలు ఉంటున్నాయని ఓటునమోదుపై ఆయావర్గాల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నాలు జరగడం లేదని గత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో ఉమ్మడి జిల్లాలో 1,97,000 మంది ఓటర్లు ఎన్రోల్ చేసుకోగా లక్షా 9 వేల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈసారి ఆరు సంవత్సరాల కాలంలో 5లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు బయటకు వచ్చారని కనీసం ఇంకో 2 నుంచి 3 లక్షల మంది అభ్యర్థులైన ఎన్ రోల్ చేసుకోవాలని అప్పుడే ఎన్నికలకు విలువ గౌరవం ఉంటుందని తక్కువ ఎన్రోల్ శాతంతో ఎన్నికల నిర్వహించడం కూడా ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమకరం కాదని డాక్టర్ కేశవులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.చదువుకున్న వాళ్ళు కూడ ఇలా నిర్లక్ష్యంగా ఎన్రోల్ చేసుకోకపోవడం కూడా బాధ్యత రాహిత్యమేనని ఇందుకు ఎన్నికల సంఘం కూడ ప్రత్యేకంగా చర్యలు తీసుకొని అన్ని విభాగాలతో మాట్లాడి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎన్రోల్ పెరగడానికి శాయశక్తుల కృషి చేయాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు కృషి చేయవలసిందిగా కలెక్టర్లకు ఆర్డర్లు ఇవ్వాలని ఇందుకు కనీసం రెండు వారాలు వ్యవధి పొడిగించవలసిందిగా డాక్టర్ కేశవులు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను కోరారు.

## అతిథి అధ్యాపకులకు కనీస వేతనం అమలు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 4**
బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా చేస్తున్న అధ్యాపకులకు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో 22 మంది అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నామని కనీస వేతనం అమలు చేయకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని, అధ్యాపకులకు కనీస వేతనం అమలు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేను కోరగా సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, వినోషణ్, భీమయ్య, రమేష్, అనిల్, మనోహర్, సిద్ధలక్ష్మి, ఫాతిమా, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో క్రయ విక్రయాలు ప్రారంభం





– ప్రారంభించిన చైర్మెన్ ముప్ప గంగారెడ్డి...

**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 04 :**
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో క్రయ విక్రయాలు ప్రారంభమయ్యాయి. దీపావళి పండగ సంధర్భంగా మార్కెట్ లో మూహుర్తం ప్రకారం సోమవారం ఉదయం ఎఎంసీ చైర్మెన్ ముప్ప గంగారెడ్డి వ్యాపార లావాదేవిలను ప్రారంభించారు.మర్చంట్ అసోసియేషన్ తో పాటు పాలకవర్గం అధ్వర్యంలో దిపావళి సమ్మేళనం జరిగింది.ఉదయం పూజ కార్యక్రమాలు నిర్వహించి కోనుగోళు ప్రారంభించారు వ్యాపారులు.ఈ సంధర్భంగా నూతనంగా నియమితులైన మార్కెట్ కమీటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి ని మర్చంట్ అసోసియేషన్ భాధ్యులు సన్మానించి సత్కరించారు.ఈ సంధర్భంను పురస్కరించుకోని చైర్మెన్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు ,మా రైతు సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామచందర్,డైరెక్టర్లు జే.మల్లేష్,కౌడపు రఘువీర్,రాజలింగం లతో పాటు వ్యాపారులు,రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవానికి కృషి





– సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి...
– సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు...

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,నవంబర్ 04 :** రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల వారు తమవంతు తోడ్పాటును అందించాలని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ,వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024 -2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి,సలహాలు,సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 1976 లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్లిప్త ధోరణి కారణంగా గడిచిన పదేళ్ల కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ తన ప్రభావాన్ని కోల్పోయిందని ఆక్షేపించారు.ప్రైవేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని,నకిలీ,నాసిరకం విత్తనాలతో అనేక చోట్ల రైతులు మోసపోతూ నష్టాలను చవిచూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుస్థితిని నివారిస్తూ రైతులకు మేలు చేకూర్చేందుకు గాను సహకార సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి సంస్థకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని నిర?యించామన్నారు.దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు సహకార సంఘాలకు,విత్తనాభివృద్ధి సంస్థకు కూడా మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే యాసంగి సీజన్లో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారని,లక్షా 20 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయన్నారు. సంస్థ ద్వారా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసి, సకాలంలో రైతులకు అందించాలనే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యానికి వ్యవసాయ, సహకార శాఖలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందించే విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రైతులు వీటినే కొనుగోలు చేసేలా అవగాహనను పెంపొందించేలా చొరవ చూపాలని కోరారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలా జరిగిన సందరాల్లో ప్రైవేట్ కంపెనీలు ఎలాంటి బాధ్యత వహించవని అన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు.రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు.అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్,మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్,సహకార సంఘాల చైర్మన్లు,సీఈఓలు,
సీడ్స్ కార్పొరేషన్,ఆగ్రోస్,వ్యవసాయ,సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 04 :**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లేకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ఉండేది కాదని, కరెన్సీ పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జెర్రిపోతుల పరశురామ్ అన్నారు.నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.1921లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలగా,1923లో బీఆర్ అంబేద్కర్ సగటు వ్యక్తి కోణంలో ఆలోచించి 'రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం' అనే పుస్తకాన్ని రాసి హిల్టాన్ యంగ్ కమిషన్,రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ కు ఇవ్వడంతో ఇది వాస్తవమని గ్రహించారని,1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందంటే అది కేవలం అంబేద్కర్ కృషే కారణమని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద డిసెంబర్ 3, 4 తేదీల్లో మహాధర్నా చేపట్టనున్నామని తెలిపారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి సలహాదారులు ముంబై నేత మూలనివాసి మాలజీ,చక్రాల నాగమణి పద్మశాలి,పి.స్వప్న,కాపు శంకరవ్వ,ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు డీఎల్ మాలజీ,మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయకుమార్,ఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సౌడ జయరాజు,జిన్నా జనార్ధన్,మున్నూరు కాపు సంఘం నేత కళ్లెం భోజన్న,జిన్నా జనార్దన్,భీం ఆర్మీ నేత ఎస్ గంగాప్రసాద్ రజక,జాంభవ చమార్,సతీశ్ మహరాజ్,జర్నలిస్ట్ మామిడి రాజు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం





– అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్...





**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 04 :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి, ధర్పల్లి మండల కేంద్రంతో పాటు హొన్నాజీపేట్, సీతాయిపేట్, సిరికొండ, పెద్దవాల్గోట్, గడ్కోల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సోమవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎంపీ అభ్యర్థితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ సురేష్ శేత్కర్



**కబురు న్యూస్ నాందేడ్ నవంబర్ 4**

మహారాష్ట్ర ఎన్నికలలో భాగంగా నాందేడ్ పార్లమెంట్ అభ్యర్థి రవీంద్ర చౌహన్ తో సోమవారం పార్లమెంట్ ఇన్చార్జి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ సమీక్ష సమావేశనికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులూ కత్తి వెంకట స్వామి,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ నాగ యక్ష యక్షిని రేణుక మాత పుష్కర వార్షికోత్సవం...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్04..**



బోధన్ పట్టణం తట్టికోట్ కాలనీలో గల శ్రీ నాగ యక్ష యక్షిణి రేణుక మాత 12వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయం 12వ వార్షికోత్సవ వేడుకల సందఠరేగా సోమవారం ఉదయం నుండి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఆలయ నిర్వాహకులు కమలావర్ రాందాస్, ఎన్.అబ్బయ్య లు మాట్లాడుతూ అమ్మవారు ఎంతో మహిమగలదని, కోరిన కోరికలను తీరుస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకమని అన్నారు. ఎంతోకాలంగా అమ్మవారు ఇక్కడ వెలసిన గత 12 సంవత్సరాల క్రితం అలయ నిర్మాణం చేసి, అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని, అప్పటినుండి కమిటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులచే ప్రతి ఏడాది వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానంలో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి, అన్నదానానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు లక్ష్మణ్, సూర లింగారెడ్డి, అశోక్, రుద్ర సత్యనారాయణ, సాయాగౌడ్, శ్రీనివాస్, గుంత గంగాధర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మగ్రహ దీక్షకు తరలిరావాలి.. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బునేకర్ సంతోష్




**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 4**

ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డిఏలు ఏరియాతో సహా వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించే శాంతియుత ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ అన్నారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, చేస్తున్న కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కాగలరన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**గజ్వేల్ నవంబర్ 04,కబురు న్యూస్,**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల ప్రజ్ఞాపూర్ లో మంగళవారం ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో నెట్ బాల్ టోర్నీకి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు అసో సియేష న్ అధ్యక్షుడు కేపి,డానియల్, ఉపాధ్యక్షులు విజయ రేఖ ,కార్యదర్శి రంజిత్ కుమార్ గౌడ్, ఒక్క ప్రకటనలో తెలిపారు. నెట్ బాల్ టోర్నీ ఎంపికల కు వచ్చే వాళ్ళు ఆధార్ కార్డు, తీసుకోని ఉదయం 9:00 గంటలకు కి రావలిసిందిగా కోరుచున్నాము, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు నిర్మల్ డిస్టిక్ లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది,

# అంగన్వాడి టీచర్లకు,ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్04..**

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందఠరేగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత 30,40 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్న అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు రూపాయి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా విధులనుండి తొలగించిందని ఆరోపించారు. అనంతరం పోరాటాలు చేసిన తర్వాత చర్చలు జరిపి టీచర్ కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటికే ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో అంగన్వాడీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే బెనిఫిట్స్ ని ఇచ్చి, జీతంలో సగం పెన్షన్ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల్ని పరిష్కరించకపోతే అఖిలపక్షాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులతో కలిసి కలెక్టర్ కార్యాలయాలను ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తులసి, బాలవ్వ, దేవ్ బాయ్, సాయవ్వ, ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలి



## - సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి...

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, నవంబర్ 04 :**

నగరంలో వీధి కుక్కల సమస్యను పరిష్కరించి వాటి నుంచి చిన్నారులు,ప్రజలను కాపాడాలని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యలో సో మవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందఠరేగా సీపీఎం?నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ నగరంలో శివారు ప్రాంతాల్లో దోమల బెడద పెరిగిపోయిందని, దానివల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని వార్డులలో ఇప్పటికీ మంచినీటి సమస్య నెలకొంది అని అలాగే నాగారం కి సంబంధించిన అస్సి క్వార్టర్స్ ఆర్ జి కె 300 క్వార్టర్స్ లో డంపింగ్ యార్డ్ సమస్యలు ఉన్నాయన్నారు. అలాగే మురికి కాలువలు డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీటి పైన కలెక్టర్ ప్రత్యేకమైన ద ృష్టి పెట్టాలని సిపిఎం పార్టీ నగర కమిటీ డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ప్రజా పోరాటాలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యురాలు అనిత, మాధవి, వనజ, రజియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 64 ఫిర్యాదులు





**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,నవంబర్ 04 :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ సూచించారు.సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్ తో పాటు మెప్మా పీ.డీ రాజేందర్,ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్,నిజామాబాద్ ఏ.సీ.పీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్04..**

తాజా మాజీ సర్పంచ్ల నిరసన కార్యక్రమం నేపథ్యంలో బోధన్, సాలూర మండలాలలోని మాజీ సర్పంచ్లను బోధన్ రూరల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందుగానే ఆదివారం అర్ధరాత్రి బోధన్ ఉమ్మడి మండలాలకు చెందిన మాజీ సర్పంచ్లను అరెస్టు చేసి బోధన్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందఠరేగా మాజీ సర్పంచ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలు అధ్వానంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాము గ్రామాలలో అభివ ృద్ధి చేయడం కోసం తమ ఆస్తులు తాకట్టు పెట్టి పంచాయతీల నిర్వహణ కొనసాగించామని, కానీ తెలంగాణలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంచాయతీలకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని వాపోయారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ బిల్లులు అడిగేందుకు హైదరాబాద్ నగరంలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా తమను అర్ధరాత్రి పోలీసుల ద్వారా అరెస్టు చేయడం శోచనీయమన్నారు. తమకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేయనిపక్షంలో ఆందోళనను ఉధ ృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కుమ్మన్పల్లి మాజీ సర్పంచ్ గంగాధర్, ఖాజాపూర్ మాజీ సర్పంచ్ నాగయ్య, కల్దుర్కి మాజీ సర్పంచ్ నానాపటేల్, బర్దిపూర్ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, హున్సా గంగారాం తదితరులు ఉన్నారు.

# ఉద్యమంలో బాపురెడ్డి పాత్ర ఎనలేనిది... మాజీ జడ్పిటిసి కొత్తకొండ భాస్కర్



**కబురు న్యూస్ నవంబర్ 4**

తెలంగాణ ఉద్యమాన్ని జిల్లాలో గ్రామ గ్రామాన తిరిగి ఉద్యమ ఆకాంక్షను ప్రజల్లో రేకెత్తించిన ఉద్యమ నాయకుడు బాపురెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని మాజీ జడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గ ృహంలో డాక్టర్ బాబు రెడ్డి సంతాప సభను ఉద్యమకారులు ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ వైద్యుడిగా ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, ఉద్యమంలో అన్ని వర్గాల మేధావులను యువకులను మమేకం చేస్తూ జిల్లాలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన గొప్ప నాయకుడు బాపురెడ్డి అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడిచినప్పుడు ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొత్తకొండ భాస్కర్,మలిదశ ఉద్యమకారుల డివిజన్ అధ్యక్షుడు ఉడుతా గంగాధర్ గుప్తా, మాధవ్ యాదవ్, డాక్టర్ బాబు సిందే,గంజివర్ చందు, కాల్వ శ్యామ్, సాయిబాబా, క ృష?, పందిరి శ్రీనివాస్, మారుతి, మహేష్ ,బీమ్ సింగ్, రాజు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో సమగ్ర సర్వే పై శిక్షణ కార్యక్రమం...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్04..**

నవంబర్ 6 నుండి చేపట్టే సమగ్ర సర్వేపై బోధన్ పట్టణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి భవనంలో గల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు, ఇతర డిపార్ట్మెంట్ ఎన్యుమరేటర్లకు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ఎవరికి ఇబ్బంది తలెత్తకుండా ప్రతి ఒక్క కుటుంబం గురించి వివరాలు సేకరించాలని బోధన్ తహసీల్దార్ విఠల్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో సాలూర తహసీల్దార్ శశి భూషణ్, ఎంపీడీఓ బాల గంగాధర్, ఎంఈఓ నాగయ్య, బోధన్, సాలుర ఎంపీవో లు, ఇతర డిపార్ట్మెంట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తోటి ఉద్యోగులు

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 4**



బాన్సువాడ పట్టణంలో అనారోగ్యంతో మ ృతి చెందిన 2002 బ్యాచ్ కు చెందిన గులపల్లి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందడంతో అతనితో పాటు పనిచేస్తున్న ఉద్యోగులు సోమవారం వారి కుటుంబ సభ్యులకు 90 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో వైభవంగా దీపోత్సవం...





**కబురు న్యూస్,బోధన్ నవంబర్04..**
బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో కార్తీక మాసం పురస్కరించుకొని దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం వేకువ జాము నుండి ఆలయంలో అర్చకులు గణేష్ మహారాజ్ వేద మంత్రోచ్చారాణాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి రవీందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికాంత్ చారి, అర్చకులు మహేష్, శివ కుమార్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# టీఎన్జీవో జిల్లా గౌరవధ్యక్షులుగా పెద్దోళ్ళ నాగరాజు

**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,నవంబర్ 04 :**
నిజామాబాద్ టీఎన్జీవో జిల్లా గౌరవధ్యక్షులుగా పెద్దోళ్ళ నాగరాజు నియమితులయ్యారు. హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర కమిటీ కార్యాలయంలో నిజామాబాద్ టీఎన్జీవో జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షులుగా సుమన్,గౌరవధ్యక్షులుగా పెద్దోళ్ల నాగరాజును ఎన్నుకున్నారు. పెద్దోళ్ళ నాగరాజు ప్రస్తుతం టీఎన్జీవో ఉపాధ్యక్షులుగా పని చేశారు. టీఎన్జీవో అనుబంధ వైద్య ఆరోగ్యశాఖాధ్యులుగా పని చేశారు. 1998 నుంచి




టీఎన్జీవోలో పని చేస్తున్నారు. జిల్లా గౌరవధ్యక్షులుగా నియమితులైన పెద్దోళ్ల నాగరాజు తనను నియమించిన కేంద్ర కమిటీ బాధ్యులకు,రాష్ట్ర బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు



- సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు
-వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు.
-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, -

**కబురు న్యూస్, సిద్దిపేట నవంబర్ 04**
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగికి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి...

## వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 4**
బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వెంకట్రావు దీక్షితులును సోమవారం స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని, ఎంతోమంది విద్యార్థులను సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులను సన్మానించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ స్వామి, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక



**కబురు న్యూస్,గజ్వేల్ నవంబర్ 04,**
సిద్దిపేట జిల్లా గజ్వెల్ మండలం గజ్వేల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల ప్రజ్ఞాపూర్ లో మంగళవారం ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో నెట్ బాల్ టోర్నీకి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు అసో సియేష న్ అధ్యక్షుడు కేపి,డానియల్, ఉపాధ్యక్షులు విజయ రేఖ ,కార్యదర్శి రంజిత్ కుమార్ గౌడ్, ఒక్క ప్రకటనలో తెలిపారు. నెట్ బాల్ టోర్నీ ఎంపికల కు వచ్చే వాళ్ళు ఆధార్ కార్డు, తీసుకోని ఉదయం 9:00 గంటలకు కి రావలిసిందిగా కోరుచున్నాము, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు నిర్మల్ డిస్టిక్ లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది, మరిన్ని వివరా లకు 9704611361 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మోదీపై యుద్ధం కాదు....

- యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లు జరపండి
- రైతులు అరిగోస పడుతున్నారు
- కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదు...
- ఆదరాబాదరాగా చేసి అభాసుపాలు కావొద్దు
- సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
- బకాయిలను చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం చెబుతాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 4**
"నరేంద్రమోదీ ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని ప్రగలాలు పలకడం కాదు... యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వడ్లను కొనుగోలు చేయండి. ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించండి. రైతులు పడుతున్న అరిగోసను తీర్చండి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర




ప్రభుత్వానికి సూచించారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడాన్ని సంజయ్ తప్పు పట్టారు. పెండింగ్ బిల్లులతో ఈరోజు మాజీ సర్పంచులు రోడ్డెక్కి బిచ్చగాళ్లుగా అడుక్కునే పరిస్థితి వచ్చిందంటే... అందుకు కారకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులేనన్నారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, అదే సమయంలో రాజకీయ లబ్ది కోసం ఆదరబాదరాగా కులగణన చేసి అభాసుపాలు కావొద్దని సూచించారు. ఈ సందరరేగా ఆయన ఏమన్నారంటే.....మాజీ సర్పంచుల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం. మాజీ సర్పంచులు బిచ్చగాళ్లుగా మారడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని రెండు పార్టీలు హామీలిచ్చి గాలికొదిలేయడంవల్లే ఈ దుస్థితి. మూసీ పునరుజ్జీవం కోసం రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ సర్పంచులకు నిధులివ్వడానికి మనసు రావడం లేదా? వాళ్లకు తిండి తినే పరిస్థితి లేదు. కచ్చితంగా ఆదుకోవాలి. లేకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన బుద్ది చెప్పడం ఖాయం,కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. ఆదరబాదరాగా చేయొద్దు. అందరికీ న్యాయం చేయాలన్నదే బీజేపీ డిమాండ్. వరంగల్ నుండి కరీంనగర్ జాతీయ రహదారి పనుల్లో కొంత జాప్యం జరిగింది. ప్రస్తుతం మళ్లీ వేగంగా పనులు జరుగుతున్నయ్.వడ్ల కొనుగోళ్లు లేక రైతులు అల్లాడుతున్నరు. రోడ్లపై వడ్లు పోసి ఎదురు చూస్తున్నరు. పరిస్థితి చూస్తుంటే అసలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా? లేదా? అనే అనుమానం కలుగుతోంది. రైతులు అనేక సమస్యలతో అల్లాడుతున్నరు. 20 లక్షల మందికి ఇంకా రుణమాఫీ రాలే. రైతు భరోసా ఇయ్యలే. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని మోసం చేసింది.
మోదీపై యుద్ధం చేస్తానని ప్రగలాలు పలకడం కాదు... దమ్ముంటే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులు తెచ్చిన వడ్లన్నీ కొనుగోలు చేసి బోనస్ తో సహా డబ్బులు చెల్లించాలి.

# సమగ్ర సర్వేపై ఉపాధ్యాయులకు ఉద్యోగులకు శిక్షణకార్యక్రమం



**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 04**
ఇల్లందకుంట: మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో ఆరవ తేదీ నుండి ప్రారంభమయ్యే కుటుంబ సమగ్ర సర్వే నిర్వాహనపై మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు అంగన్వాడీ టీచర్స్ గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా మండల అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంట్లో ఉండే ప్రతి ఒక్క సభ్యుల వివరాలను నమోదు చేయాలని సర్వే పారదర్శకంగా నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీవో పుల్లయ్య,తాహసిల్దార్ రాణి, మండల విద్యాధికారి రాజేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏపీఎస్ఓ, గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల పంట కొనుగోళ్ల కోసం కదం తొక్కిన బిజెపి...

**- జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన, వినతి పత్రాల సమర్పణ...**
**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది..**
**- వడ్ల కల్లాల వద్ద రైతులు నెల రోజులుగా నిద్ర లేకుండా కావాలా ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది.**
**- రైతు భరోసా, రుణమాఫీ, పంట బోనస్ ల అంశంలో ఇప్పుడు కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ రైతన్నలను గోసపెడుతుంది..**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృషా?రెడ్డి వ్యాఖ్యలు...**

**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 4**
రైతుల పంట (వడ్లను) తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ లకు వినతిపత్రాలు సమర్పించింది. కరీంనగర్ రూరల్ బిజెపి శాఖ అధ్యక్షులు మాడి శెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టరేట్ సముదాయంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన నిరసన , వినతిపత్ర సమర్పణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృషా?రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ కాంగ్రెస్ సర్కార్.. నెలరోజులైన వడ్లు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండనీ, ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, నెల రోజులుగా వడ్ల కల్లాల దగ్గరే కంటికి నిద్ర లేకుండా కావాలి కాస్తుంటే ప్రభుత్వం పంట కొనుగోలు చేయకుండా మొద్దు నిద్రలో ఉందన్నారు. ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాలలో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పంట కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల బాధలు, కష్టాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. అలాగేజిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. రైతు పంట పండించడానికి కష్టపడాలి, నేడు అమ్ముకోవడానికి కూడా కష్టపడాలనే స్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి తీసుకువచ్చిందని ఆయన మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారన్నారు. అధికారంలోకి రావడానికిరైతుల ఓట్లు కావాలి కానీ, రైతుల వడ్లు పట్టవు అన్నట్టు రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందన్నారు. ఓట్లు అధికారం కోసం ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదు..? కనీసం పంట కొనుగోళ్లపై రివ్యూ మీటింగ్ ఎప్పుడైనా చేశారా..? ఆయన ఈ సందరరేగా ప్రశ్నించారు.

# జమ్మికుంట వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉసిరిక భోజనాల కార్యక్రమం

**కబురు న్యూస్,జమ్మికుంట నవంబర్ 4**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ పురోహితుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా



భక్తుల ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందరరేగా పురోహితులు మాట్లాడుతూ ఈ కార్తీక మాసం విశిష్టత ఎంతో ప్రాముఖ్యమైనదని, ఉసిరి వ ృక్షం పైన సమస్త కోటి దేవతామూర్తులు కొలువై ఉంటారని అన్నారు. ఈ కార్తీకమాసంలో ఉసిరిక భోజనాలు చేయడం ఎంతో శ్రేష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.భక్తులు దాతల ఆధ్వర్యంలో ఉసిరిక భోజనాలు నిర్వహించారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు

-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు ఐదు వందలు బోనస్ ఇవ్వాలి

-వరి పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి



కబురు న్యూస్, హుజురాబాద్/ నవంబర్ 4,

హుజురాబాద్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డులో వడ్ల కల్లాలను పరిశీలించిన హుజూరాబాద్ బిజెపి పట్టణ-మండల శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి మండల నాయకులు రాముల కొమరయ్య ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల కల్లాలను పరిశీలించి రైతులు పడుతున్న భాదని కళ్లారా చూసి చలించి పోయారు హుజూరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయిందని. పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని దుస్థితి నెలకొని ఉందని.కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్నీ వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరం.. వాతావరణ పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు, కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని బిజెపి హుజూరాబాద్ పట్టణ శాఖ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. వరి పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని , అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు ఐదు వందలు బోనస్ ఇవ్వాలని బిజెపి పట్టణ మండల పక్షాన డిమాండ్ చేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో పట్టణ శాఖ మండల శాఖ కమిటీలు ప్రజా ప్రతినిధులు బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి విజేందర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు పట్టణ కార్యదర్శి పడారి కొమురయ్య మాజీ సర్పంచ్ ఉపాధ్యక్షులు పోతుల సంజీవ్ యాళ్ల సంజీవరెడ్డి తిప్పపతిని రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ కోలిపాక శ్రీనివాస్ నరాల రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు చైతన్య రెడ్డి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్ మండల కార్యదర్శి చిదురాల శ్రీనివాస్ రెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కోలిపాక వెంకటేష్ , ఆవుల సదయ్య కుసుమ సమ్మయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బాక లో పెద్దమ్మ తల్లి సాక్షిగా వెలుగుతున్న వీధి దీపాలు...

- స్పెషల్ ఆఫీసర్ల పాలనకు నిదర్శనాలు..

కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 4.




వీణవంక మండలం ఎల్బాక గ్రామంలో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ, మంచు కురిచే కాలంలో పగలే వెన్నెల కాస్తున్నట్లుగా కనబడుతుంది. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనతో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. కానీ, గ్రామాలలో రోడ్ల వెంబడి చెత్త చెదారం, నీటి సరఫరాలో జాప్యం, కలుషితమైన త్రాగు నీటి సరఫరా, ట్యాంకర్లతో ఇంటింటికి త్రాగునీటి పరిస్థితి గ్రామాల్లో దాపరిస్తుంటే, స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఊహ లోకంలో తేలిపోతూ, ఎవ్వరి ఏం పట్టనట్లుగా నటించడం మెరుపుగా మారింది. గత నెలలో గంగారం గ్రామంలో నిరంతరం విద్యుత్ దీపాలు వెలుగులపై వార్తా కథనాన్ని ప్రచురించిన, అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. మళ్లీ సోమవారం ఎల్బాక గ్రామంలో పెద్దమ్మ తల్లి సాక్షిగా నిరంతరం వెలుగుతున్న విద్యుత్ దీపాలు జాతీయ భూమి ప్రతినిధి కెమెరాకు చిక్కింది. మండల పరిధిలోని గ్రామాలలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులపై, గ్రామంలో ఏమి జరుగుతుందో పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లపై తక్షణమే చర్యలు తీసుకొని, దుర్వినియోగం అవుతున్నా విద్యుత్తును అరికట్టి, గ్రామాల ఆర్థిక బారాలను తగ్గించాలని మండల ప్రజలు, జిల్లా అధికారులను కోరుతున్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎంపీ రఘునందన్ రావు







కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.

50 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ్య నరసింహ మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో ఎంపీ రఘునందన్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మెరుగైన వైద్యం కై సమీక్షమెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో 5 పడకల సామర్థ్యం గల దయాలసిస్ సెంటర్ ని ప్రారంభించారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి వచ్చిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కై కొద్దిసేపు సమీక్ష నిర్వహించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ గతంలో నర్సాపూర్ వచ్చినప్పుడు ఇచ్చిన మాట మేరకు దయాలసిస్ సెంటర్ ప్రారంభించామని,మరియు ఎన్సీడీ హాస్పిటల్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ ప్రారంభిస్తామంటూ ఈ సందర్భంగా తెలియజేశారు మంత్రి దామోదర రాజనర్సింహ.. మెదక్ హైదరాబాద్ మధ్యల ఎక్కడైనా ప్రమాదం జరిగితే గంట లోపల అత్యవసర మెరుగైన చికిత్స అందించాలి కాబట్టి, తూప్రాన్ శివంపేట్, హత్నూర కౌడిపల్లి కొల్చారం మధ్యలో గల నర్సాపూర్ జన సాంద్రత గల ప్రాంతం కాబట్టి , ఎన్ సి డి కూడా ఏర్పాటు చేయవలసిందిగా, 22 శాతం మంది అర్థం కాని వివిధ రోగాలతో, మరియు క్యాన్సర్,హైపర్ టెన్షన్, పేదవాడికి అర్థం కాని వ్యాధులని స్థానిక ఆసుపత్రిలలో ఎన్ సి డి మరియు ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందిస్తామంటూ సూచించారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. అన్నారు

# రైతన్నలు కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధర పొందండి. దళారులను నమ్మి మోసపోవద్దు..



- ఫాక్స్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి

కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 4.

వీణవంక మండలంలోని ఎల్బాక, గంగారం, గొల్లపల్లి, బొంతుపల్లి,ఘన్ముక్ల,రెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతుధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బీ గ్రేడ్ కు రూ.2,300తో పాటు, సన్న రకాలకు రూ. 2320, తో పాటుగా రూ.500 బోనస్ పొందాలని సూచించారు. ఎండిన వర్ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతన్నలు గమనించి వరి ధాన్యాన్ని ఆరబెట్టి, కొనుగోలు సెంటర్ తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి,గాజుల మేరీ, ముదిగంటి శ్యాంసుందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కొలిపాక తిరుమల్,మాజీ జెడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, మాజీ సర్పంచులు పుల్లూరి కుమార్, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, పెద్ది మల్లారెడ్డి, జ్యోతి రమేష్,మల్లారెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ పిల్లి రవి యాదవ్, సీఈవో ప్రకాష్ రెడ్డి, ఫ్యాక్స్ సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు చేసి గ్రామాల అభివృద్ధి, సేవలు చేసాం..

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి....
- తాజా మాజీ సర్పంచ్ ల అరెస్ట్..
- తాజా మాజీ సర్పంచ్ రాజయ్య...




కబురు న్యూస్, శంకరపట్నం నవంబర్ 4

సర్పంచిగా గ్రామ ప్రజలు తమపై విశ్వాసం ఉంచి గెలిపిస్తే గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి, లక్షలాది రూపాయల అప్పుచేసి గ్రామాలను అభివృద్ధి చేసి, గ్రామ ప్రజలకు సేవలు అదించామని, తాజా మాజీ సర్పంచ్ కోంౘ రాజయ్య అన్నారు. సోమవారం తాజా మాజీ సర్పంచ్ ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో , తాజా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్ పట్టణంలోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి దగ్గర తలపెట్టిన చలో పోరుబాట, మహాధర్నకు బయలుదేరుతున్న కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని తాజా మాజీ సర్పంచులను కేశవపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్భందించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కోంౘ రాజయ్య, మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులకు అనేక బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వము గత ప్రభుత్వంలో అప్పగించి, గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామాల అభివృద్ధి కోసం, గ్రామ ప్రజలు తమపై ఎంతో నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపిస్తే లక్షలాది రూపాయల ను వడ్డీలకు తీసుకువచ్చి ఐదు సంవత్సరాల సర్పంచ్ కాలంలో గ్రామాల అభివృద్ధి కోసం ఒక్కొక్క గ్రామపంచాయతీ కి తాజా మాజీ సర్పంచు సుమారు 10 లక్షల నుండి కోట్లాది రూపాయల వరకు లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందని, తాజా మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద మహాధర్న నిర్వహించేందుకు బయలుదేరిన సర్పంచులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్భందించారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసిన సర్పంచ్ గా సేవలు అందించిన అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు, కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం, తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి తాజా సర్పంచుల మాజీ కుటుంబాలను ఆదుకోవాలని, డిమాండ్ చేశారు. లేకుంటే తాజా మాజీ సర్పంచ్ ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు దాసా రపు భద్రయ్య, నెలవేణి సుష్మా మహేష్, ముంజ వసంత వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# బ్రహ్మకుమారిస్ సంస్థ సేవలు అమోఘం..

- మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

కబురు న్యూస్,హుజురాబాద్/ :నవంబర్ 4,



హుజురాబాద్ బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. సోమవారం పట్టణంలోని బ్రాహ్మ కుమారి సంస్థ భవన రెనోవేషన్ కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాజయోగ మెడిటేషన్ ద్వారా మనశ్శాంతి పొందవచ్చునన్నారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్నాయన్నారు. ప్రజలందరూ పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ఠ కలిగి ఉండాలన్నారు. సంస్థకు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణి, జ్యోతి, రాజయ్య, ఈశ్వరయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వరదవెల్లిలో బోట్ సేవలు అందుబాటులోకి : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కబురు న్యూస్, సిరిసిల్ల అక్టోబర్ 4

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి దత్తాత్రేయ స్వామి ఆలయ దర్శనం**



రాజన్న సిరిసిల్ల: బోయినిపల్లి మండలం వరదవెల్లిలోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు బోట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బోయినిపల్లి మండలం వరదవెల్లి విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి స్థానిక గ్రామ దేవత పోచమ్మ తల్లిని సోమవారం దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి బోట్ సేవలను ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ తోపాటు స్వయంగా బోట్ లో వెళ్లి దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బోట్ సేవలు అందుబాటులోకి రావడంవల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. అందరూ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ స్వామి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొనే అవకాశం లభించిందని పేర్కొన్నారు.

# గొల్లపల్లి మంచినీటి సరఫరా పై స్పందించిన అధికారులు..



- ధన్యవాదాలు తెలిపిన గుండేటి మహేష్..

కబురు న్యూస్,వీణవంక, నవంబర్ 4.
వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గొల్లపల్లిలో నీటి సమస్య పై, సోమవారం వివిధ పత్రికల్లో ప్రచురితం కాగా, వెంటనే స్పందించిన ఎంపీఓ సురేందర్, గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతి తో కలిసి ఉటాహుటిన సమస్యను పరిశీలించి, మంచినీటి సరఫరా చేసే గేట్వాల్ ను విప్పుకొని, కరీంనగర్ వెళ్లి, మంచినీటి సరఫరా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేస్తున్నారు .జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుండేటి మహేష్ మాట్లాడుతూ.. సోమవారం దినపత్రికలలో ప్రచురితం కాక, నీటి సరఫరా అధికారులు తక్షణమే స్పందించి గ్రామానికి వచ్చి సమస్యను తనిఖీలు చేసి పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికి స్పందించిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి మహేష్, యాదవ సంఘం అధ్యక్షులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎదులాపురం వెంకటేశ్వర్లు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత.



- అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి..

కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 4.
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎదులాపురంవెంకటేశ్వర్లు(46) అనునతడు గత నెల 28న గుండెపోటుతో హఠాన్మరణం చెందగా, సోమవారం ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సభ్యులందరు కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్,చల్లూరు మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్, తాండ్ర లక్ష్మణ్, గడ్డం కుమారస్వామి, దరిపెల్లి మురళి, పల్లెర్ల కిరణ్, ఎండీ షాబొద్దీన్,పల్లపు ఆంజనేయులు, గంజి వాసుదేవ్, రాయణవేణి చంద్రయ్య, కలీం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.



- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను జిల్లా అదనపు కలెక్టురు విజయేందర్ రెడ్డి తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బి) రాధికా గుప్తా స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (59) ఫిర్యాదులు అందాయన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్, చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు




కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 4
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నాడు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జమ్మికుంట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎం ఎస్ పి (మినిమం సపోర్ట్ ప్రైస్) ధరకు 500 రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కానీ వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నకి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ కోరే రవీందర్ పల్లపు రవి మేక సుధాకర్ రెడ్డి ఇటికాల స్వరూప మోడం రాజు బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ ఏ.రామస్వామి ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ యాంసాని సమ్మయ్య సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు

# మద్దతు ధర బోనస్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కబురు న్యూస్, కమలాపూర్ నవంబర్ 4



**రైతుల కష్టానికి కనీసం న్యాయం చేయని రేవంత్ సర్కార్**

కమలాపూర్ మండలంలో మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. "కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి, మిల్లులు, ట్రాన్స్పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతి గింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు. కానీ, రేవంత్ సర్కార్ వచ్చి నెలరోజులైనా ఇప్పటివరకు వడ్లు కొనడం లేదు," అని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు వద్దు

కోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా, రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారు. "ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలుపై ఒక్కరోజైనా రివ్యూ చేపట్టారా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రైతుల ఓట్లు కావాలని మాత్రమే కాకుండా, వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు

రాష్ట్రంలో మక్కలను కొనుగోలు చేసే కేంద్రాలు లేవని, పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "7,521 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం 5000 రూపాయలకు అమ్ముకుంటున్నారు. పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులను తీవ్ర కష్టాల్లోకి నెట్టింది," అని కౌశిక్ రెడ్డి అన్నారు.

కేసీఆర్ రైతులకు నిజమైన సేవకుడు

కరోనా సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని గుర్తుచేసి, "కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు ఆపారు కానీ, రైతుబంధు ఆపలేదు. 10 సంవత్సరాల పాలనలో 11 సార్లు రైతులకు రూ. 72,815 కోట్ల రైతుబంధు అందించారు," అని అన్నారు. కౌశిక్ రెడ్డి, "రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు వంటి చిన్న సహాయం కూడా చేయడానికి రేవంత్ రెడ్డికి సరైన తెలివి లేదా?" అని ప్రశ్నించారు.

డిమాండ్లు

రాజకీయ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచిపోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని కోరారు. "వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని నిలదీస్తాం," అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగ్లవిందో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్ మెందు రమేష్ మాట్లా వెంకటేశ్వర్లు కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు ఇతర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు



- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం





Name: Gattu Sairam
Mobile No: 9704706634
Address: Jammikunta,Jammikunta,Jammikunta
Village: JAMMIKUNTA
Mandal: JAMMIKUNTA
Grievance Subject: Requests
Your Grievance is Registered vide Registration no.KA022/B/2024/00097 On04-11-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to DISTRICT MEDICAL AND HEALTH OFFICER


కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 4
లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడి పై సోమవారం రోజున జరిగే ప్రజావాణి లో కరీంనగర్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల కింద జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉన్నారని దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గట్టు సాయిరాం తెలియజేయడం జరిగింది ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక సొమ్ములను తీసుకుంటూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు నన్ను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే జమ్మికుంట లోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి

# నేత్రదాత కీ.శే. అయితా సమ్మయ్య, సంస్మరణ సభ

- నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు...
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు....



కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 4
కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణ అంబేద్కర్ కాలనీనివాసి నేత్రదాత అయిత సమ్మయ్య .24-10-2024 రోజు మరణించగా నేత్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాత నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చ గిరి నరహరి 'క్యాతంమల్లేశం అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు.జ్ఞాపికను అందజేసినారు ఈ కార్యక్రమానికి సహకరించిన కూతుళ్లు, అల్లుళ్ళు, గంధం నవ్య , సతీష్, ఉప్పు రావూరి దివ్య మదన్, తాటి పెల్లి కావ్య సతీష్ మరియు సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, చిటికేసి శివానందయ్య చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రభాస్ కథ మెచ్చారు

**కబురు సినిమా నవంబర్ 4..**

మరో కొత్త కాంబినేషన్‌లో సినిమాకు అడుగులు పడుతున్నాయి. ప్రభాస్ కథానాయకుడిగా... ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనుంది. ప్రశాంత్ వర్మ చెప్పిన కథకి ప్రభాస్ పచ్చజెండా ఊపడంతో ఈ కలయికలో సినిమాని హోంబలే ఫిలింస్ సంస్థ నిర్మించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలున్నాయి. 'రాజా సాబ్' చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఆ తర్వాత ఇంకా నాలుగు సినిమాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రశాంత్ వర్మ కూడా ఇప్పటికే రెండు సినిమాల్ని ప్రకటించారు. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ కథానాయకుడిగా ఓ సినిమా, 'జై హనుమాన్' మరో చిత్రం. ఈ రెండింటి తర్వాత ప్రభాస్‌తో సినిమా ఉంటుంది. ఆయన మార్క్ ఫాంటసీ అంశాలతోనే ఆ సినిమా ఉంటుందని సమాచారం.

# ప్రపంచమంతటా పుష్ప 2 ఫీవర్..

## హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్న అడ్వాన్స్ బుకింగ్స్!

**కబురు సినిమా నవంబర్ 4..**

ప్రపంచమంతటా పుష్ప 2 ఫీవర్ పట్టుకుంది. ఇంకా ఈ సినిమా రిలీజ్ కు (2024 డిసెంబర్ 5) నెలరోజులే టైం ఉండటంతో హంగామా మొదలైంది. వరల్డ్ వైడ్‌గా 11,500 థియేటర్స్ లో రిలీజ్ కాబోతున్న పుష్ప 2 ఒవర్సీస్ అడ్వాన్స్ బుక్కింగ్స్ కూడా మొదలయ్యాయి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఇలా బుకింగ్స్ ఓపెన్ చేస్తే అలా హాట్ కేకుల్లాగా అమ్ముడుపోవడం పక్కా అనేలా ఉంది ఐకాన్ అల్లు అర్జున్ ఫీవర్.ఓవర్సీస్‌లో ప్రీ సేల్స్‌లో-600 లొకేషన్స్ లో 2200 షోస్ కి: $250K ప్రీమియర్స్ ప్రీ సేల్స్ మొదలై రికార్డ్స్ క్రియేట్ చేసింది పుష్ప2. 'రికార్డుల కోసం నడిచే పుష్ప రూల్ బుక్ అయినప్పుడు ఎవరి పాలన అయిన డామినేట్ అవ్వడం పక్కా' అనేలా ఉంది. తాజా అప్‌డేట్ ప్రకారం, నవంబర్ 2, 2024 నాటికి, పుష్ప 2 కొన్ని రాష్ట్రాలలో అత్యధికంగా 3,045 టిక్కెట్‌లను విక్రయించింది. గత శుక్రవారం నాటికి 1,800 టిక్కెట్ల విక్రయాలతో పోలిస్తే ఇది 71% ఎక్కువని ట్రేడ్ వర్గాలు తెలుపుతున్నాయి. అంతేకాదు షోల సంఖ్య కూడా మరింత పెరిగుతుంది అని అంటున్నారు.531 షోల నుండి, ప్రీమియర్ సేల్స్ మొదలవ్వగా ఇప్పుడు 1,522 షోలకు పెరిగింది. ఇలా USA లో అడ్వాన్స్ బుకింగ్ అమ్మకాలు జోరందుకోవడం మేకర్స్‌కి హ్యాపీ ఫీలింగ్ ఇస్తోంది. ఇక అమ్ముడుపోతున్న అడ్వాన్స్ బుకింగ్స్ సంఖ్య గంటగంటకు పెరుగుతూ వస్తోందనే విషయం గుర్తించుకోవాలి.




**పుష్ప 2 బడ్జెట్ అండ్ బ్రేక్ ఈవెన్:**

500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ ఇప్పటికే రూ.1085 కోట్లకి పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారా రాబట్టింది. దాంతో వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద రూ.1200 కోట్లు బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో నిలిచింది. అంటే ఇది ఎంత పెద్ద టార్గెట్ అనేది ఆలోచిస్తేనే మైండ్ బ్లాక్ అవుతోంది. మరి పుష్ప2 తో అల్లు అర్జున్ ఎలాంటి రికార్డ్స్ క్రియేట్ చేస్తాడో చూడాలి.

## తెలుగు వారిని నేను అవమానించలేదు..
## తన వ్యాఖ్యలపై కస్తూరి క్లారిటీ



**కబురు సినిమా నవంబర్ 4..**

తాను తెలుగు వారిని అవమానించలేదని నటి కస్తూరి స్పష్టం చేశారు. తమిళనాడులో ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అక్కడ స్థిరపడిన తెలుగు వారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వైరలైన విషయం తెలిసిందే. ఆ కామెంట్స్‌పై విమర్శలు ఎదురుకావడంతో క్లారిటీ ఇస్తూ ఆమె పోస్ట్‌లు పెట్టారు.'తెలుగు నా మెట్టినిల్లు. తెలుగు వారంతా నా కుటుంబం. ఇది తెలియనివారు నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు. తెలుగు వారు ఎంతోమంది నాపై ప్రేమాభిమానాలు చూపిస్తున్నారు. తమిళ మీడియాలో నా కామెంట్స్‌ను వక్రీకరిస్తూ వస్తోన్న వార్తలను తెలుగు ప్రజలు నమ్మొద్దని కోరుతున్నా. డీఎంకే పార్టీ నా కామెంట్స్‌ను వక్రీకరిస్తోంది. ఇలా నాపై నెగెటివిటీ తీసుకొచ్చి నన్ను బెదిరించే ప్రయత్నం చేస్తోంది. నేను తెలుగు వారికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ విష ప్రచారం చేస్తోంది' అని కస్తూరి తన పోస్ట్‌లలో పేర్కొన్నారు తాజాగా ఓ రాజకీయ ప్రసంగంలో కస్తూరి మాట్లాడుతూ.. 300 ఏళ్ల క్రితం అంతఃపురంలో మహిళలకు సేవ చేసేందుకు తెలుగు వారు తమిళనాడుకు వచ్చారని ఆమె కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాట, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర దుమారం రేపుతున్నాయి.

## ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్..: నిఖిల్

**కబురు సినిమా నవంబర్ 4..**



'స్వామిరారా', 'కేశవ' తర్వాత హీరో నిఖిల్ , డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' . నిఖిల్ సరసన రుక్మిణీ వసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం నవంబరు 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రంపై తనకు నమ్మకముందన్నారు. తాజాగా ఈ చిత్రం ప్రీమియర్‌ను ప్రదర్శించగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. "స్వామిరారా'లో మిస్ అయిన ప్రేమికుడిని 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో చూస్తారు. ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారు. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. క్లైమాక్స్‌లో ట్విస్ట్‌ను ఎవరూ ఊహించలేరు. ఈ కంటెంట్‌పై పూర్తి నమ్మకంతో ఈ మాటలు చెబుతున్నా" అని నిఖిల్ ధీమా వ్యక్తంచేశారు.'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ను ఎప్పుడు తీశానో అని చాలామందికి సందేహం ఉందని నిఖిల్ అన్నారు. 'కార్తికేయ' సినిమా తర్వాత దీన్ని తెరకెక్కించాలని అనుకున్నట్లు చెప్పారు.. 'స్పై' కంటే ముందు రావాల్సిన సినిమా ఇదన్నారు. తాను ప్రస్తుతం చేస్తోన్న సినిమా మధ్యలో ఒక షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఇక ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ సినిమాలో మరో నాయికగా నభా నటేష్ కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

# సమంత మళ్ళీ పెళ్లి చేసుకోబోతున్నారా?..
# సామ్ సమాధానమిదే!

**కబురు సినిమా నవంబర్ 4..**

బ్యూటీ సమంత, హీరో వరుణ్ ధావన్ నటించిన మోస్ట్ అవేటెడ్ వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ' ఈ వారం ఓటీటీలో స్ట్రీమింగ్ కి వస్తోంది. ఫ్యామిలీ మెన్ డైరెక్టర్ రాజ్ అండ్ డీకే డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ గురువారం (నవంబర్ 7) నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ నేపథ్యంలో సమంత వరుస ప్రమోషన్స్ తో దూసుకెళ్తోంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత తన పర్సనల్ లైఫ్ అండ్ సెకండ్ మ్యారేజ్‌కి సంబంధించిన విషయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసి మరోసారి వార్తల్లో నిలిచింది.' మీరు మరో ఐటెం సాంగ్ చేసే అవకాశముందా అనే ప్రశ్న జర్నలిస్టు నుండి ఎదురవ్వగా 'ఇకపై స్పెషల్ సాంగ్స్ చేయను' అంటూ సమాధానమిచ్చింది. అలాగే మీరు సింగిల్‌గా ఉండడానికి ఇష్టపడతారా అని అడగగా.. 'ఉండను' అంటూ చెప్పింది. దాంతో సమంత ఎవరితో అయిన రిలేషన్‌లో ఉందా లేక త్వరలో పెళ్లి చేసుకోబోతుందా అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కాగా ఈ లేటెస్ట్ వీడియోతో.. పుష్ప 2 ఐటం సాంగ్‌లోనూ సమంత కొన్ని సెకన్లు కనిపిస్తుందనే వార్తలు జస్ట్ రూమర్స్ అని కన్ఫర్మ్ అయింది. నాగ చైతన్య నుంచి విడిపోయిన తర్వాత సినిమాలతో బిజీ అయిన సామ్.. త్వరలో మింగిల్ అయ్యే ఛాన్సెస్ ఉండే ఉంటుందని టాక్. ఇక ఏమవుతుందో చూడాలి.ఇకపోతే ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్, సమంతతో పాటు సిటాడెల్‌లో నటించిన సికందర్ ఖేర్, కెకె మీనన్ మరియు షకీబ్ సలీమ్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సిరీస్‌ను భారత్‌తో పాటు సైబీరియాలో కూడా చిత్రీకరించారు. ఈ సిరీస్‌లో సమంత పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించబోతోంది.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com